రూ.10.25 కోట్లతో రోడ్ల అభివృద్ధి

యలమంచిలి: ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన పథకంలో పాలకొల్లు సబ్ డివిజన్‌లో రెండు రోడ్ల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని పంచాయతీ రాజ్ ప్రాజెక్ట్ ఇంప్లిమెంటేషన్ యూనిట్ డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్‌జీఎస్ సూర్యకుమార్ తెలిపారు. మేడపాడు, నేరేడుమిల్లి రోడ్డు చూడడానికి ఆదివారం మేడపాడు వచ్చిన సూర్యకుమార్ రోడ్ల వివరాలను వివరించారు. పాలకొల్లు నియోజకవర్గంలోని పాలకొల్లు–దొడ్డిపట్ల ఆర్అండ్‌బీ రోడ్డు నుంచి మేడపాడు, నేరేడుమిల్లి, రావిపాడు మీదుగా రావిగొప్పు వరకు 4.6 కిలోమీటర్ల రోడ్డును రూ.3.50 కోట్లతోను నరసాపురం నియోజకవర్గంలో లక్ష్మణేశ్వరం–పెదమైనవానిలంక ఆర్అండ్‌బీ రోడ్డు నుంచి పెదసారవ మీదుగా పెదలంక వరకు (మధ్యలో రెండు వంతెనలతో కలిపి) 4 కిలోమీటర్ల రోడ్డును రూ.6.75 కోట్లతోను నిర్మిస్తామని ఆయన చెప్పారు. ఈ రోడ్ల ప్రతిపాదనలకు కేంద్ర ప్రభుత్వం అధీనంలోని మినిస్ట్రీ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ నుంచి అనుమతి వచ్చిందని, రాష్ట్ర ప్రభుత్వ అనుమతి వచ్చిన వెంటనే టెండర్లు పిలిచి రెండు నెలల్లో రోడ్ల నిర్మాణం ప్రారంభిస్తామని ఆయన చెప్పారు.

శతాధిక వృద్ధురాలికి జన్మదిన వేడుకలు



మొగల్తూరు: మండలంలోని రామన్నపాలెం పంచాయతీ లక్కువారితోటలో 112 ఏళ్ల శతాధిక వృద్ధురాలు మామిడిశెట్టి సుభద్రమ్మ జన్మదిన వేడుకలను ఆదివారం ఆమె కుటుంబ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఆచంట మండలం కోడేరుకు చెందిన మామిడిశెట్టి సుభద్రమ్మ పుట్టినరోజు సందర్భంగా స్థానికంగా ఉండే కంకటాల ఏసుమణి తన తల్లిని రామన్నపాలెం తీసుకువచ్చి జన్మదిన వేడుకలను నిర్వహించారు. సుభద్రమ్మకు సుమారు 43 మంది మనుమలు, మునిమనుమలు ఉన్నారు.

నేడు చీఫ్‌విప్ ముదునూరి పుట్టినరోజు వేడుకలు

నరసాపురం రూరల్: రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్, ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు పుట్టినరోజు వేడుకలను పార్టీవర్గాలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. సోమవారం స్థానిక అల్లూరి సాంస్కృతిక కేంద్రంలో ఉదయం 9 గంటల నుంచి వేడుకలను నిర్వహించనున్నారు. అయితే ఈ వేడుకలకు వచ్చేవారు ఎవరూ బొకేలు, పూలదండలు, కేకులు తీసుకు రావద్దని ఎమ్మెల్యే కార్యాలయ వర్గాలు తెలిపాయి. అనంతరం సాయంత్రం 4 గంటలకు నరసాపురం మండలం లిఖితపూడి గ్రామంలో రూ.15 లక్షల నిదులతో నిర్మించిన ఎస్సీ కమ్యూనిటీహాల్ భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభిస్తారు.

ఆధ్యాత్మిక భావన పెంపొందించాలి

పెనుగొండ: ప్రజల్లో ఆధ్యాత్మిక భావన పెంపొందించడానికి ఉత్సవ కమిటీలు కృషి చేయాలని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. ఆదివారం ములపర్రులోని విశ్వేశ్వర స్వామి దేవస్థానం ఉత్సవకమిటీ ప్రమాణస్వీకారోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీరంగనాథరాజు మాట్లాడుతూ దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుందని వివరించారు. పెనుగొండలో నగరేశ్వర మహిషాసురమర్దనీ వాసవీ ఆలయంలోనూ, పెనుగొండ పెద్దింట్లమ్మ ఆలయ పునర్నిర్మాణానికి నిధులు సమకూర్చామన్నారు. నియోజకవర్గంలో పలు ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఉత్సవ కమిటీ చైర్మన్‌గా పెచ్చెట్టి పెద్దిరాజు, సభ్యులుగా నార్కెడమిల్లి వెంకట అన్నపూర్ణాదేవి, అండలూరి శ్రీను, యెల్లా చంద్రావతిలు ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ పూతినీడి వెంకటేశ్వరరావు(పెద్ద), మండల కన్వీనరు నల్లిమిల్లి వేణుప్రతాపరెడ్డి(బాబిరెడ్డి), పార్టీ నాయకులు దంపనబోయిన బాబూరావు, బొక్కాదాసు, బొక్కా మార్కేండేయులు, కట్టా ఏడుకొండలు, కడలి భాస్కరరావు, బోణం శ్రీను, పీతల వెంకన్న, బొక్కా అరుణ, పితాని తిరపయ్య, యండ్ర రాముడు, జక్కంశెట్టి సత్యనారాయణ, గుత్తుల యాదవరావు, గుత్తుల గోవిందు, ఎన్.రాజబాబు, మామిడి శెట్టి గోవిందులు పాల్గొన్నారు.


ఉత్సవ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవంలో మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు

కిశోర బాలికలకు అవగాహన

పాలకొల్లు అర్బన్: యుక్త వయస్సుకి చేరువలో ఉన్న మహిళలు ప్రతీ విషయంలో అవగాహన పెంచుకోవాలని సూపర్‌వైజర్ ఎస్ నాగ మల్లేశ్వరి అన్నారు. పోడూరు ప్రాజెక్టు సీడీపీవో ఇందిరా ఆదేశాల మేరకు ఆదివారం ఉల్లంపర్రు అంగన్‌వాడీ కేంద్రంలో కిశోర బాలికలకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడుతూ బాలికలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్లు బి.నాగలక్ష్మి, ఎం.భాగ్యలక్ష్మి, బి.సురేఖ, సీహెచ్ చంద్రకాంత, ఆశ వర్కర్లు ఎస్.గంగాలక్ష్మి, జి.నీలావతి తదితరులు పాల్గొన్నారు. లంకలకోడేరు అంగన్‌వాడీ కేంద్రంలో జరిగిన కిశోర బాలికల అవగాహన సదస్సులో సీడీపీఓ పి.ఇందిర పాల్గొని పలు అంశాలపట్ల అవగాహన కల్పించారు. సూపర్‌వైజర్ సత్యవేణి పాల్గొన్నారు.


నరసాపురంలో అంతర్జాతీయ రుతుస్రావ దినోత్సవాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

రుతుస్రావ సమయంలో పరిశుభ్రత పాటించాలి

నరసాపురం రూరల్: మహిళలు రుతుస్రావ సమయంలో జాగ్రత్తలు పాటించడం ద్వారా ఆరోగ్యకరంగా ఉండవచ్చునని డాక్టర్ మోహన పేర్కొన్నారు. ఆదివారం నరసాపురం పురపాలక సంఘంలోని మెప్మా ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ రుతుస్రావ పరిశుభ్రత కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బర్రి శ్రీవెంకట రమణ తదితరులు మాట్లాడుతూ రుతుస్రావ సమయంలో మహిళలంతా శారీరక, మానసిక ఆరోగ్యం పట్ల శ్రద్ధ కనబర్చాలని సూచించారు. హిళల ఆరోగ్య విషయంలో తీసుకోవాల్సిన పలు జాగ్రత్తలను గురించి డాక్టర్ సోనియా వివరించారు. వైస్ చైర్‌పర్సన్ కామన నాగిని, మెప్మా సీఎంఎం ఎస్ భాస్కర్, సీఓకే కృష్ణ ప్రసాద్, డీఈవో ఆర్.షణ్ముఖదేవి పాల్గొన్నారు.

పాలకొల్లు పట్టణంలో

పాలకొల్లు సెంట్రల్: మహిళలు ఆరోగ్యంగా ఉంటే ఆ కుటుంబం అంతా ఆరోగ్యంగా ఉంటుందని డాక్టర్ లక్ష్మీ భార్గవి అన్నారు. ఆదివారం అంతర్జాతీయ రుతుక్రమ పరిశుభ్రత దినోత్సవం సందర్భంగా పట్టణ పురపాలక సంఘం పరిధిలో స్వయం సహాయక సంఘ సభ్యులకు యూనిసెఫ్, జాతీయ అర్బన్ హెల్త్ మిషన్ వారి సహకారంతో పట్టణ పేదరిక నిర్మూలనా సంస్థ మెప్మా ఆధ్వర్యంలో ప్రతీ స్లమ్ సమాఖ్య పరిధిలో అవగాహనా సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీభార్గవి, డాక్టర్ చంద్రశేఖర్‌లు పాల్గొని రుతుస్రావంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మెప్మా జిల్లా అధికారి జి.యల్ పార్వతి, పట్టణ మెప్మా అధికారి ఎస్.రత్నాకర్, సీఓలు వై.సునేత్ర, ఎస్.రాధా దేవి, ఎం.హారిక తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్‌ను ప్రపంచం కొనియాడుతోంది

పెనుగొండ: ప్రపంచ దేశాలు భారత రత్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌ను కొనియాడుతున్నారని వారి ఆశయ సాధనకు యువత కృషి చేయాలని రాష్ట్ర ఎస్సీ కమీషన్ సభ్యుడు చెల్లెం ఆనంద్ ప్రకాష్ అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకలు సందర్భంగా ఆదివారం వల్లూరు శివారం నీరుల్లి పాలెంలో నిర్వహించిన ఉత్సవంలో పాల్గొన్నారు. డాక్టర్ అంబేడ్కర్ దేశానికి చేసిన సేవలు ఎనలేనివన్నారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ఉద్యోగులను, గ్రామ ఆడపడుచులను ఆనంద్ ప్రకాష్ ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో దాసరి నేతాజీ, పాడావు జయప్రకాష్, దాసరి నక్షత్రరావు, చెల్లెం మోహనరావు, ఖండవల్లి శ్యాం బాబు, మట్టా భీమ రామచంద్ర శేఖర్, గొల్ల కుమార్, చింతపర్తి మణిరావు తదితరులు పాల్గొన్నారు.


నీరుల్లిపాలెంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఆనంద్ ప్రకాష్

ముస్కేపాలెం గ్రామాభివృద్ధి సంఘం ఎన్నిక

నరసాపురం రూరల్: గ్రామాభివృద్ధిలో అందరం ఐకమత్యంగా భాగస్వాములమవుదామని లక్ష్మణేశ్వరం సర్పంచ్ తిరుమాని వెంకట్రాజు అన్నారు. ఆదివారం లక్ష్మణేశ్వరం లోని ముస్కేపాలెం రామాలయం వద్ద ముస్కేపాలెం గ్రామ అభివృద్ధి సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చి దిద్దడంలో స్థానికులంతా కలసి రావాలని ఆకాంక్షించారు. తొలుత గ్రామాబివృద్ధి సంఘం ప్రెసిడెంట్ గా తిరుమాని వెంకట్రాజు, వైస్ ప్రెసిడెంట్‌లుగా కొప్పాడ శ్రీను, కొపనాతి దుగర్గారావు, సెక్రటరీగా కొపనాతి నాగశ్రీను, జాయింట్ సెక్రటరీగా కొపనాతి శ్రీను, ట్రెజరర్‌గా తిరుమాని సత్య సురేష్ తదితరులు ప్రమాణ స్వీకారం చేశారు.

కళకళలాడిన బీచ్

మొగల్తూరు: కేపీ పాలెం బీచ్‌కు ఆదివారం పర్యాటకులు భారీగా తరలివచ్చారు. పర్యాటకుల రాకతో బీచ్ రోడ్డు కిటకిటలాడింది. వాతావరణం ఆహ్లాదకరంగా ఉండడంతో సముద్ర స్నానం చేస్తూ సెదతీరారు. అనంతరం తీరంలోని ఆలయాలను దర్శించుకున్నారు.

ముత్యాలమ్మ ఆలయంలో భక్తుల రద్దీ

మొగల్తూరు: మండలంలోని ముత్యాలపల్లిలో ఉన్న శ్రీబండి ముత్యాలమ్మ అమ్మవారిని దర్శించుకునేందుకు ఆదివారం భక్తులు భారీగా తరలి వచ్చారు. వివిధ ప్రాంతాల నుంచి తమ మొక్కులు తీర్చుకునేందుకు భక్తులు రావడంతో అమ్మవారి ఆలయం కిటకిటలాడింది. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ కమిటీ చైర్మన్ కొల్లాటి రామారావు, ఈఓ డి.రామకృష్ణంరాజు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

పెదమామిడిపల్లి కాలనీలో లో ఓల్టేజీ సమస్య

పాలకొల్లు అర్బన్: మండలంలోని పెదమామిడిపల్లి కాలనీలో లో ఓల్టేజీ సమస్యతో స్థానికులు ఇబ్బందులుపడుతున్నారు. గతంలో ట్రాన్స్‌ఫార్మర్ మార్చినా ప్రయోజనం లేదంటున్నారు. ప్రస్తుతం లో ఓల్టేజీ సమస్య కారణంగా లైట్లు వెలగడం లేదని, ఫ్యాన్‌లు తిరగడం లేదని కాలనీ వాసులు వాపోతున్నారు. కాలనీలో సుమారు 70కి పైగా విద్యుత్ కనెక్షన్‌లు ఉన్నాయని, ఫ్యాన్‌లు తిరగకపోవడంతో దోమలతో ఇబ్బందులు పడుతున్నామన్నారు. ఈ సమస్యపై గతంలో ఎలక్ట్రికల్ ఏఈకి ఫిర్యాదు చేసినా స్పందన లేదని గ్రామ ఉప సర్పంచ్ యాండ్ర గోపి తెలిపారు. తక్షణం అధికారులు స్పందించి లోఓల్టేజీ సమస్యను పరిష్కరించాలని ఆయన కోరారు.

నేడు చంద్రబాబు వ్యాఖ్యలకు నిరసనగా బైక్ ర్యాలీ

యలమంచిలి/పాలకొల్లు అర్బన్: టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు పేదల ఇళ్ల స్థలాలను సమాధులతో పోల్చడాన్ని నిరసిస్తూ సోమవారం బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పొత్తూరి బుచ్చిరాజు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం మధ్యాహ్నం మూడు గంటలకు మేడపాడు సెంటర్ నుంచి ప్రారంభమయ్యే బైక్ ర్యాలీ అడవిపాలెం మీదుగా పాలకొల్లు చేరుకుంటుందని పేర్కొన్నారు. అలాగే పాలకొల్లు పట్టణ ప్రాంతానికి చెందిన నాయకులంతా మధ్యాహ్నం 2 గంటలకు వైఎస్సార్ సీపీ కార్యాలయానికి చేరుకోవాలని, అలాగే మండల నాయకులు పూలపల్లి అంబేడ్కర్ విగ్రహం వద్దకు చేరుకోవాలని సూచించారు. పోడూరు, యలమంచిలి మండలాల నుంచి విచ్చేసిన నాయకులు, కార్యకర్తలతో గాంధీబొమ్మల సెంటర్‌కు చేరుకుని అక్కడ నుంచి పట్టణ పురవీధుల్లో ర్యాలీ నిర్వహించనున్నట్లు పాలకొల్లు వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ఎం మైఖేల్‌రాజు, పట్టణ అధ్యక్షుడు చందక సత్తిబాబు ఒక ప్రకటనలో తెలిపారు. అక్కడ ఎమ్మెల్సీ, జెడ్పీ చైర్మన్, వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జి కవురు శ్రీనివాస్ ఆధ్వర్యంలో భారీ బహిరంగ నిరసన సభ జరుగుతుందని వారు వివరించారు. అన్ని గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో ఇళ్ల స్థలాల లబ్ధిదారులు, వైఎస్సార సీపీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, సొసైటీల త్రిసభ్య కమిటీ చైర్మన్‌లు ఈ ర్యాలీ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

మహిళా మార్టులో ముదునూరి షాపింగ్



చేయూత మహిళామార్టులో సరుకులు కొనుగోలు చేస్తున్న చీఫ్‌విప్ ప్రసాదరాజు

నరసాపురం రూరల్: ఆంధ్రప్రదేశ్ చీఫ్‌విప్, ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు తన ఇంటికి కావాల్సిన సరుకుల చిట్టాలో చేయూత మహిళామార్టుకు వచ్చి అందర్నీ ఆశ్చర్యానికి గురి చేశారు. నిత్యం ప్రజాజీవనంలో ఎంతో బిజీగా ఉండే ఆయన తీరిక చేసుకుని మరీ నిత్యావసర సరుకులు కొనుగోలు చేసేందుకు వచ్చి అక్కడి సిబ్బందితో మాట్లాడారు. డ్వాక్రా సంఘాల సభ్యులంతా ఇటీవల కాలంలో ఐక్యంగా ఏర్పాటు చేసుకున్న చేయూత మహిళా మార్టును ఎమ్మెల్యే ప్రారంభించారు. అయితే తాను ప్రారంభించిన షాపు అమ్మకాలను ఆయనే స్వయంగా వచ్చి పరిశీలించడంతో పాటు ఇంటికి కావాల్సిన సరుకులను కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాపారానికి నమ్మకమే పెట్టుబడి అని, ప్రజలకు కల్తీ లేని నాణ్యమైన సరుకులను సరసమైన ధరలకు అందించాలని సిబ్బందికి సూచించారు. మహిళామార్ట్ అమ్మకాలను గురించి, సరుకుల నాణ్యతను గురించి ఆరా తీశారు. ఒక్కసారిగా ఎమ్మెల్యే కొనుగోలు దారుగా మారి షాపుకు రావడంతో అక్కడి సిబ్బంది ఆనందం వ్యక్తం చేశారు.

మండుటెండలు.. ఈదురుగాలులు

యలమంచిలి: రోహిణి కార్తి ప్రారంభం నుంచి వేసవి మండుటెండలతో అల్లాడుతున్న ప్రజలకు ఆదివారం సాయంత్రం వీచిన ఈదురు గాలులు ఆహ్లాదపరిచాయి. సాయంత్రం ఐదు గంటల వరకు ఉక్కబోతతో ఉక్కిరిబిక్కిరైన ప్రజలు ఒక్కసారిగా వాతావరణంలో మార్పుతో పెద్ద ఎత్తున గాలి వీయడంతో ఉపశమనం పొందారు. పెద్దగా వచ్చిన గాలి దుమారానికి చాలా చోట్ల చెట్లు పడిపోయాయి.




















జనహృదయనేతకు జన్మదిన శుభాకాంక్షలు
ప్రజా సంక్షేమమే పరమావధిగా, సుపరిపాలనే ధ్యేయంగా, నరసాపురం నియోజకవర్గాన్ని
అభివృద్ధి పథంలో నడిపిస్తూ, మునుపెన్నడూ జరగని సంక్షేమ
మరియు అభివృద్ధి పనులు జరిపిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్న
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ చీఫ్ విప్, నరసాపురం శాసనసభ్యులు
శ్రీ ముదునూరి నాగరాజు వరప్రసాదరాజు గారికి
మా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ...
శ్రీ వై.యస్.జగన్ మోహన్ రెడ్డి గారు
ముఖ్యమంత్రివర్యులు
శ్రీ ముదునూరి ప్రసాదరాజు గారు
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ చీఫ్ విప్
మరియు నరసాపురం శాసనసభ్యులు
కామన నాగిని బాల సత్యనారాయణ
నర్సాపురం మున్సిపల్ వైస్ ఛైర్మన్
కె.వి. సత్యనారాయణ
ఛైర్మన్ : స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ కాలేజెస్
వప్పల వెంకట రామారావు
వెన్నా మురళీకృష్ణ
పరసా శ్రీను
అండ్రాజు చల్లారావు
మాజీ ఛైర్మన్ - రాష్ట్ర AFCOF
గుబ్బల నారాయణమూర్తి
ముదునూరి మూర్రాజు
మాజీ సర్పంచ్ - రాజుల్లంక
పాలా రాంబాబు
చిట్టూరి రామకృష్ణ
నూలి శ్రీనివాస్
తిరుమాని నాగరాజు
బళ్ళ కృష్ణ & బ్రదర్స్
తిర్రే బాబురావు
చినిమిల్లి నాగేశ్వరరావు
దేశంశెట్టి సురేష్
అందే వెంకట నారాయణ (తాత)
ఆచంట ఆనంద్‌కుమార్
గుండుబోయిన రామకృష్ణ
అందే సత్తిబాబు
చాగంటి సత్యనారాయణ
మాజీ ZPTC,
నరసాపురం వైఎస్ఆర్‌సిపి సమన్వయ
కమిటీ సభ్యులు


జన నేతకు.... ప్రజా మార్గదర్శికి
జన్మదిన శుభాకాంక్షలు
జగనన్నకు తోడుగా...
ప్రజానీకానికి బాసటగా
నాలుగేళ్ల బాటలో....
నాలుగు కాలాలపాటు నిలిచే పనులకు
శ్రీకారం చుట్టిన ...
ప్రజలకు వరప్రసాదం....
శ్రీ ముదునూరి ప్రసాదరాజు గారికి
గుండె నిండిన కృతజ్ఞతాంజలులు !!!
గోదావరి జిల్లా వాసులు
చిరకాల స్వప్నం...
వశిష్ఠ వారధికి
490 కోట్ల కేటాయింపు..
పనుల దిశగా తొలి అడుగు
కల నిజమైన వేళ...
ఊరింపులే తప్ప ఊరట లేని వేళ
వేములదీవి హార్బర్, కార్గో పోర్ట్
రూ.429.43 కోట్లతో
పనులకు శ్రీకారం...
అందరి మనసులకు ఉత్సాహం !
1,400 కోట్లతో దాహార్తుల
కోసం వాటర్ గ్రిడ్ ప్రాజెక్టు...
రైతు కుటుంబాలకు, రైతుల పిల్లలకు
ఆర్థిక స్వావలంబన కోసం
రాష్ట్రంలోనే ప్రప్రథమంగా 332 కోట్లతో
ఆక్వా యూనివర్సిటీ స్థాపన....
ప్రజానీకానికి నిరంతర వెలుగుల
కోసం రూ.133 కోట్లతో
220/132/30 కె.వి
విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణం...
నరసాపురం పట్టణ ప్రజల కోసం
రూ.61.81 కోట్లతో వాటర్ ప్రాజెక్టు....
ముంపుకు ముందు... నడకకు వెనుక అన్న
తీరుగా ఉన్న పట్టణ డ్రైనేజీ వ్యవస్థ
ఆధునికీకరణకు రూ.87 కోట్లతో ఫేజ్ -1
అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టమ్...
వరద ముప్పు నివారణకు
మొల్లపర్రు ఉప్పుటేరు పై బ్రిడ్జి,లాకుల
నిర్మాణం కోసం రూ.180.5 కోట్ల కేటాయింపు....
ఆరోగ్యమే మహాభాగ్యం.
రూ.13 కోట్లతో పట్టణంలో 100 పడకల
ప్రభుత్వ ఆసుపత్రి...
రూ.5 కోట్లతో నరసాపురం బస్టాండ్‌ను
ఆధునీకరించడం జరిగింది.
తరతరాలుగా భూమి కోసం ఎదురు
చూస్తున్న కష్టజీవులకు
దర్భరేవు, కాళీపట్నం, పెదలంక లలో
భూ పంపిణీ...
ఉగ్రగోదారి ఊరిలోకి రాకుండా గోదారి
గట్ల పటిష్టత కోసం రూ.35 కోట్ల
కేటాయింపు...
ముంపునకు మొదలు - పంటకు
చివరగా బ్రతుకుతున్న రైతుల కోసం
శేషావతారం కాలువ,
వియర్ ఛానల్స్ ఆధునికీకరణకు
రూ.31 కోట్ల కేటాయింపు...
ఇన్ని పనులు కేవలం నాలుగేళ్ళలో...
అందుకే మీరు నాలుగు కాలాల పాటు
నిలబడే మా వరప్రసాదం
సర్వకాల సర్వావస్థలలో
మీ వెంటనే నడుస్తాం...
శ్రీ ముదునూరి ప్రసాదరాజు గారు
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ చీఫ్‌విప్,
నరసాపురం శాసనసభ్యులు
చక్రావధానుల చినరెడ్డప్ప ధవేజి
వైఎస్ఆర్‌సిపి నాయకులు, నరసాపురం
శ్రీలక్ష్మి తిరుపతమ్మ
A.P.IV.K.PB-0072